Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 365 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 14 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్


| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

# ప్రజల్లోకి వెళ్లండి..

## అమలు చేసిన ప్రతి హామీని వివరించండి



**ఈనెల 23 నుంచి పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి. అమలు చేసిన ప్రతి హామీని వివరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.**

అమరావతి: ఈనెల 23 నుంచి పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లి.. అమలు చేసిన ప్రతి హామీని వివరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. "అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం చేయాలి. ఇప్పటి వరకు 2 కోట్ల మంది యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్కే బీచ్ నుంచి భోగాపూరం వరకు అతిపెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నాం"అని సీఎం తెలిపారు. ఈ నెల 16న సీఎం విశాఖకు వెళ్లనున్నారు. అక్కడ యోగాంధ్ర నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

# ఎయిరిండియా విమాన ప్రమాదం..

## ఘటనాస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోదీ

ఎయిరిండియా విమాన ప్రమాదం నేపథ్యంలో ప్రధాని మోదీ అహ్మదాబాద్ చేరుకున్నారు.








## కొమ్మినేనికి బెయిల్.. చంద్రబాబుకు చెంపపెట్టు

### మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు

### వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు




## కొమ్మినేని కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

### బురదరాజకీయాలు చేసిన కూటమి పార్టీలు

### వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు కళ్యాణి



## వైకాపా ఆ వ్యాఖ్యలు విత్‌డ్రా చేసుకోకపోతే న్యాయపోరాటం

విజయవాడ: తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు నా ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.**

రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. "స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం.

# కూటమి కుట్రలను గుర్తు పెట్టుకుంటాం

### అక్రమ కేసులపై పోరాటంలో లీగల్ సెల్ పనితీరు భేష్

### వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సులో అంబటి రాంబాబు



గుంటూరు: తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ప్రశంసించారు. శుక్రవారంగుంటూరులో జిల్లా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సదస్సు నిర్వహించారు. ఇందులో అంబటి రాంబాబు, పోతిన మహేష్, మాజీ ఎంపీ మాదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు- జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు- ఏడు నియోజకవర్గాల నుంచి న్యాయవాదులు భారీ స్థాయిలో తరలివచ్చారు. దీనిలోభాగంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ' కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నాము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలని పేర్కొన్నారు.

రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వైఎస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటు-ంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేశారు. చాలామంది కార్యకర్తలు ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. లీగల్ సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటు-ంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలిపారు.


# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు



హైదరాబాద్: పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.

# 16న విచారణకు రండి

## కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# నగరంలో పలుచోట్ల వర్షం



హైదరాబాద్ :నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు- మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు- వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ, ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతా ల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్య లు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంట ర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ- వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ- నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

# కొమ్మినేనికి బెయిల్..చంద్రబాబుకు చెంపపెట్టు



అమరావతి: నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న..ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదాహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# కొమ్మినేని కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ



అమరావతి: సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్‌పై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టించాలనుకుంటే కుదరదనే విధంగా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టిందని అన్నారు.
ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, పత్రికాస్వేచ్ఛను పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ కొమ్మినేని అరెస్ట్‌పై ఇచ్చిన ఉత్తర్వులను ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. వారి సొంత రెడ్‌బుక్ రాజ్యాంగాలు చెల్లవు, భారత రాజ్యాంగం ప్రకారమే ఎవరైనా పాలన చేయాలని మరోసారి సుప్రీంకోర్ట్ తన తాజా ఉత్తర్వులతో చెప్పినట్లయ్యింది. ఏపీలో ఏడాది పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు. అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెగబడ్డారు. తన అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, సాక్షి మీడియా కార్యాలయాలపై దాడులతో ఒక అరాచకాన్ని సృష్టించారు. అటు-వంటి భయానక పరిస్థితుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ ఈ రోజు వెలువరించిన తీర్పు చంద్రబాబు అరాచకాలకు గొడ్డలిపెట్టు-. గడిచిన మూడు రోజులుగా మహిళలను అవమానించారనే వక్రీకరణలను ఆపాదిస్తూ వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మ, సాక్షి మీడియా పైనా, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుపైనా చేసిన దుష్ప్రచారం, కూటమి ప్రభుత్వ కుట్రలు సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో మొత్తం దేశమంతా తెలిసింది. ఇటు-వంటి దుర్మార్గానికి పాల్పడిన వారంతా వైఎస్ జగన్, వైఎస్ భారతమ్మకు క్షమాపణలు చెప్పాలి. ఈ వివాదాన్ని రెచ్చగొట్టేలా చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఇప్పటి-కై-నా సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో తన బుద్ధి మార్చుకోవాలి. బాధ్యతాయుతమైన మహిళా మంత్రులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్ళి ఫిర్యాదులు ఇచ్చి, తప్పుడు కేసులు బనాయించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఇటు-వంటి తప్పుడు విధానాలకు పాల్పడినందుకు వారు తమ పదవులకు రాజీనామా చేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ చేసిన తప్పలను మీరే చేయకండి

**సిద్దిపేట:**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు.
బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు.సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు- చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్ధాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు. విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేందప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# ‘తల్లికివందనం’ సూపర్..డూపర్ హిట్...!




గత ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన హామీల్లో ప్రధాన హామీ ‘తల్లికివందనం’. ఈ హామీ మహిళా ఓటర్లను కూటమి వైపు మళ్లించేందుకు ఉపయోగపడిందనే రాజకీయవిశ్లేషణలు ఉన్నాయి. తాము అధికారంలోకి వస్తే.. బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలను ఇస్తామని అప్పట్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. గతంలో జగన్ ప్రభుత్వం బడికి వెళ్లే విద్యార్థికి రూ.15వేలు ఇస్తామని, అధికారంలోకి వచ్చిన తరువాత కుటుంబంలో ఒకరికి మాత్రమే అమ్మ ఒడి పేరిట రూ.13వేలు ఇచ్చింది. అయితే చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే..బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆయన హామీని నమ్ముతూ ప్రజలు ఆయన కూటమికి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చి గెలిపించారు. అయితే..ఆయన గెలిచి ఏడాది అవుతున్నా ‘తల్లికివందనం’ అమలు చేయలేదని ప్రతిపక్ష జగన్ పార్టీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేస్తోంది. చంద్రబాబు మోసగాడని, ఆయన మాటలు నమ్మవద్దని ముందే చెప్పామని, ఆయన ‘తల్లికివందనం’ అమలు చేయరని, నీకు రూ.15వేలు..నీకు రూ.15వేలు..నీకు రూ.15వేలు అంటూ..జగన్ చంద్రబాబు గత ఏడాదిగా ఎద్దేవా చేస్తూ వచ్చారు. అయితే..జగన్ ఎంత రెచ్చగొట్టినా..ఎద్దేవా చేసినా, ఎగతాళి చేసినా, విమర్శించినా చంద్రబాబు పట్టించుకోలేదు.

ఈ పథకం అమలుకు భారీగా నిధులు కావాల్సి ఉండడంతో...ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని చూసినా..ప్రభుత్వం ఇప్పట్లో ఈ హామీని నిలబెట్టుకోలేదేమో అనే అనుమానాలు తటస్తుల్లో కూడా వ్యక్తం అయ్యాయి. అయితే..అందరి అంచనాలను తలకిందులు చేస్తూ..ఈ నెల 12వ తేదీనే..పథకాన్ని అమలు చేస్తున్నామని, దీని కోసం రూ.8745కోట్లు విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అయితే అదంతా మోసమని, చంద్రబాబు అమలు చేయరని జగన్ పత్రిక తాటికాయలంత అక్షరాలతో వార్తలను ప్రచురించింది. 30లక్షల మంది విద్యార్థులకు ‘తల్లికివందనం’ ఎగగొట్టారని, రూ.13వేలే ఇస్తున్నారని, అదీ ఇవ్వరని, అప్పుడు కొంచెం..అప్పుడు కొంచెం ఇచ్చి..మమ అనిపిస్తారని, చంద్రబాబుకు చిత్తశుద్ధిలేదని, ఆయన ప్రజలను మోసం చేస్తున్నారని జగన్ మీడియాతోపాటు కొందరు మేధావులు ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. అయితే..ప్రభుత్వం వైపు నుంచి కూడా కొంత సమాచారలోపమో..లేక వ్యూహాత్మకమో తెలియదు కానీ..ఈ పథకం విషయాన్ని ఎక్కడా బయటకు రాకుండా జాగ్రత్తపడింది. ఒక్కసారిగా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ప్రెస్‌మీట్ పెట్టి, నిధులు విడుదల చేశారు. అయితే..వారు నిధులు విడుదల చేసినా..అప్పటికప్పుడే నిధులు విద్యార్థుల తల్లిదండ్రుల ఎకౌంట్‌లోకి రాకపోయేసరికి..మళ్లీ వైకాపా నేతలు విమర్శల వర్షం కురిపించారు. చంద్రబాబు మోసగాడని, అక్కడ నిధులు లేవని కేవలం జీవోలు మాత్రమే ఇచ్చారని..సొమ్ములు రావని సోషల్‌మీడియా, ప్రధాన మీడియాల్లో ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే..వీరు ఎంత ప్రచారం చేసినా..ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదు. చేతల ద్వారానే ప్రభుత్వం తాను చేస్తోంది రుజువు చేసింది. నిన్న నిధులు విడుదల చేస్తే..నేడు లబ్దిదారుల ఎకౌంట్లల్లో నిధులు జమ అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా..ఇదే సందడి..నీకు ఎంత పడింది..? అంటే..నీకు ఎంత పడింది..? ఒక్కో ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే రూ.26వేలు జమవుతున్నాయి. ముగ్గురు ఉంటే రూ.39వేలు..నలుగురు ఉంటే రూ.52వేలు ఇలా ఎంత మంది ఉంటే అంత మందికి రూ.13వేల చొప్పున జమ అవుతున్నాయి. దీంతో..ఒక్కసారిగా నిధులు పొందిన వారిలో ఎక్కడ లేని ఆనందం,ఉత్సాహం, సందడి నెలకొంది. నిన్నటిదాకా అనుమానించిన వారే..ఇప్పుడు జైజేలు కొడుతున్నారు. జగన్‌లా కాకుండా కుటుంబంలో ఎంత మంది చదువుకునేవాళ్లు ఉంటే..అంత మందికి ఇవ్వడం హర్షం వ్యక్తం అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో దీనిపైనే చర్చించుకుంటున్నారు. ఖచ్చితంగా..పాఠశాలలు తెరిచిన రోజే..సొమ్ములు రావడం..ప్రజల్లో ఈ ఆనందం మరింత రెట్టింపైంది. పాఠశాలలు తెరిచినప్పుడు పిల్లల ఫీజుల కోసం, పుస్తకాలు, డ్రస్సులు, ఇతర అవసరాల కోసం ఈ సొమ్ములు బాగా ఉపయోగపడుతున్నాయని తల్లులు చెబుతున్నారు. గతంలో జగన్ సంక్రాంతి నాడు ఈ నిధులను ఇచ్చేవారని సెలవుల్లో తండ్రులు ఈ నిధులతో కోడిపందాలు ఆడేందుకు, మద్యం తాగేందుకు వినియోగించేవారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరేది కాదు. అయితే..ఇప్పుడు పాఠశాలలు తెరిచిన వెంటనే తల్లులకు నిధులు రావడంతో..పిల్లల అవసరాలు తీరుస్తున్నారు.

**ఎంతచేసినా..విమర్శలు...!**

కాగా తల్లికివందనం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి సక్సెస్ చేసినా కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా వైకాపా 30లక్షల మందికి ఎగగొట్టారనేది. ఈ విమర్శ అర్థం లేనిదే..! సమాజంలో ఆర్థికంగా అట్టడుగున్న ఉన్న విద్యార్థులను ఆదుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ధనికులు, టాక్స్‌పేయర్స్, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు తదితర వర్గాలు ఈ 30లక్షల మందిలో ఉన్నారు. ఇటువంటి వారికి ఈ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరమే లేదు. పైగా ఈ నిబంధనలను..గతంలో వైకాపా అమలు చేసినవే. వారు పెట్టిన నిబంధనలనే యధాతథంగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదేమో..దానిపై రాజకీయ లబ్ది సాధించాలను కున్న జగన్‌కు ఈ పథకాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం బ్రహ్మాండంగా అమలు చేస్తూ ఆయనకు షాక్ ఇచ్చింది. అదే విధంగా రూ.2వేలు తగ్గించడంపై కూడా విమర్శలు వస్తున్నాయి. గతంలో జగన్ రూ.2వేలు తగ్గించి ఆ నిధులను ఎవరికి ఇచ్చారో..తెలియదు. కానీ..ఇప్పుడు రెండు వేలు నేరుగా ఆయా జిల్లాల కలెక్టర్ల ఎకౌంట్‌లో వేస్తున్నారు. దీంతో..ఆయా పాఠశాలల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ, ఇతర అవసరాలకు కలెక్టర్లు వాటిని వాడుతారు. కాగా.. నిధులు లబ్దిదారులకు వెంటనే చేరకపోవడంపై కూడా వైకాపా నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులు 24గంట్లో శునకానందం పొందారు. అయితే.. నిధులను ఆయా ఎకౌంట్ల నుంచి రిజర్వ్‌బ్యాంక్‌కు వెళ్లి రావడానికి కనీసం 24 గంటలు పడతాయని, అందుకే సొమ్ముల లబ్దిదారుల ఎకౌంట్‌లో పడడం ఆలస్యం అయిందని అధికారులు చెప్పారు. సోమవారం నాటికి దాదాపు అందరు తల్లుల ఎకౌంట్‌లో నిధులు జమ అవుతాయని, దీనిలో ఎటువంటి సందేహం లేదని వారు చెబుతున్నారు. మరోవైపు జూలై5వ తేదీ వరకూ తల్లికివందనం నిధులు అందవని చేస్తోన్న ప్రచారం కూడా అవాస్తవమే. ఒకటవ తరగతి, 12వ తరగతి వారికి మాత్రమే ఈ నిధులు ఆలస్యంగా వస్తాయని అధికారులు అంటున్నారు. వారి అడ్మిషన్ ప్రక్రియ ఆలస్యం కావడమే దీనికి కారణం. మొత్తం మీద..అసలు అమలు చేయరని, అరాకొరా..ఇస్తారని జగన్ అండ్ కో చేసిన ప్రచారాన్ని ప్రభుత్వం, ప్రభుత్వ వర్గాలు తిప్పికొడుతూ.. తల్లికివందనం పథకాన్ని సూపర్‌డూపర్ హిట్ చేశారనే ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో ఇప్పుడు ఏ ఇంటికి వెళ్లినా దీనిపైనే చర్చ. మొత్తం మీద ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులు నిద్రాహారాలు లేకుండా అనుకున్న సమయానికి తల్లికివందనం పథకాన్ని ప్రజలకు చేరవేయడంలో కృతకృత్యులయ్యారు.

# ఎయిరిండియా విమాన ప్రమాదం.. ఘటనాస్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోదీ



ఇంటర్నెట్‌డెస్క్: అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే . టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ .. శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.విహంగ విస్ఫోటం.. అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిరిండియా విమానంఊహించని విషాదం: మోదీఅనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు.ఘటనాస్థలానికి ఎయిరిండియా ఎండీ..మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు.ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే.

# త్వరలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో
# బీమా సవరణ బిల్లు




భారత బీమా రంగంలో కొత్త కొత్త మార్పులు రానున్నాయి. అవును రాబోయే రోజుల్లో మరిన్ని ప్రైవేటు పెట్టుబడులు రానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచే ప్రతిపాదనతో ఉన్నారు. అందుకు సంబంధించిన బీమా సవరణ బిల్లు త్వరలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ముసాయిదా సిద్ధంగా ఉంది. త్వరలో కేబినెట్ ఆమోదానికి పంపనున్నారు. ఆ తర్వాత బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ప్రక్రియ మొదలవుతుంది.

**ఈ మార్పుల వెనుక ఉద్దేశం ఏంటి**

బీమా రంగాన్ని మరింత బలోపేతం చేయడం, గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించడం, వ్యాపార అవకాశాలు విస్తరించడం ప్రధాన లక్ష్యం. ఇకపోతే, వినియోగదారులకు కూడా మరిన్ని ఆఫర్లు ఉంటాయి. ప్రైవేటు పెట్టుబడులు పెరిగితే, ఇంకొన్ని కొత్త కంపెనీలు మార్కెట్లోకి వస్తాయి. తద్వారా వినియోగదారులు మెరుగైన సేవలను పొందడంతోపాటు ఆఫర్లు పొందే ఛాన్సుంది.

**బడ్జెట్ నుంచి మొదలైన మార్పు**

2024 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఈ ప్రతిపాదన ఇప్పుడు కార్యరూపం దాల్చబోతోంది. ఇది ఆర్థిక రంగాన్ని ఆధునీకరించే విస్తృత సంస్కరణల భాగంగా తీసుకొస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 74 శాతం FDI పరిమితిని పూర్తిగా తొలగించి, విదేశీ కంపెనీలు భారత బీమా కంపెనీలలో 100 శాతం వాటాను స్వాధీనం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

**బీమా చట్టానికి కీలక సవరణలు**

ఈ బిల్లు ద్వారా కేవలం FDIని పెంచడం మాత్రమే కాదు, ఇతర కీలక మార్పులు కూడా వస్తున్నాయి

చెల్లించిన మూలధన అవసరాలు తగ్గింపు

మిశ్రమ లైసెన్సులు అనుమతించడం

ఏజెంట్లకు బహుళ సంస్థల ఉత్పత్తులు విక్రయించే స్వేచ్ఛ

ప్రత్యేక ఏజెంటు మోడల్ నుంచి బయటకు రావడం

ఇవన్నీ బీమా రంగంలో పోటీని పెంచి, వినియోగదారులకు కొత్త అవకాశాలను అందించనున్నాయి

**మూడు ప్రధాన చట్టాల్లో సవరణలు**

బీమా చట్టం – 1938

LIC చట్టం – 1956

IRDAI చట్టం – 1999

LIC బోర్డుకు మరింత స్వయం ప్రతిపత్తి ఇచ్చేలా LIC చట్టాన్ని కూడా సవరించనున్నారు. ఈ మార్పులు LIC వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఉంటాయి.

**పాలసీదారుల ప్రయోజనాలపై దృష్టి**

ఈ ప్రతిపాదిత మార్పులు కేవలం పెట్టుబడులకు సంబంధించి కాకుండా, పాలసీదారుల భద్రత, సేవల నాణ్యత వంటి అంశాలపై దృష్టి పెడతాయి. ఎటూ చూసినా, బీమా మార్కెట్లో పోటీ పెరగడం వల్ల వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు, తక్కువ ప్రీమియం, వేగవంతమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ వంటి ప్రయోజనాలు వచ్చే ఛాన్సుంటుంది.

**కీలక మార్పులు**

ప్రస్తుతం దేశంలో: 25 జీవిత బీమా సంస్థలు, 34 జనరల్ బీమా సంస్థలు ఉన్నాయి. వీటితో పాటు కొత్త కంపెనీలు మార్కెట్‌లోకి రావడం ద్వారా మౌలిక సదుపాయాల పెరుగుతాయి. దీంతోపాటు సాంకేతికత ఆధారిత సేవలు అందుబాటులోకి రావడం ద్వారా రాష్ట్రాల, గ్రామీణ ప్రాంతాల వరకు బీమా సేవలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

## కృత్రిమ మేధతో నైపుణ్యాలకు కొత్త రూపు

**మరిన్ని ఉద్యోగాలకు వీలు: టీసీఎస్ హెడ్**



దిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ)తో కొత్త టెక్నాలజీలు పుట్టుకొస్తాయని, తద్వారా పని స్వభావంలో మార్పులు వస్తాయని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏఐ గ్లోబల్ హెడ్ అశోక్ క్రిష్ తెలిపారు. నైపుణ్యాల అభివృద్ధికి చోదకంగా ఏఐను పరిగణించాలని, ఉద్యోగాలకు ముప్పుగా చూడరాదని అన్నారు. కంపెనీల్లో చాలా మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ఏఐను ఒక ఐటీ ప్రాజెక్టుగా చూడటం లేదని, బోర్డు స్థాయి ప్రాధాన్యంగా మారిందని తెలిపారు. ఏఐ అనేది కేవలం ఒక సాంకేతిక మార్పు కాదని, ఉద్యోగులు పనిచేసే తీరును మార్చే ఒక సాంస్కృతిక మార్పు అని వివరించారు. గత మూడు దశాబ్దాల్లో మెయిన్‌ఫ్రేమ్స్ నుంచి ఇంటర్నెట్ వరకు.. ఆ తర్వాత ఇ-కామర్స్, డిజిటల్, క్లౌడ్ వంటి సాంకేతిక పరమైన మార్పులు వచ్చాయని.. భారీ మార్పులు చోటుచేసుకున్న ప్రతిసారీ, భవిష్యత్‌పై ఉద్యోగులకు కొత్త భయాలు రావడం సహజమేనన్నారు. ఏఐ భవిష్యత్తు విప్లవమని, తద్వారా మరిన్ని టెక్నాలజీలు వస్తాయని, ప్రక్రియలు సులభతరం అవుతాయని అశోక్ క్రిష్ పేర్కొన్నారు. ఈ సాంకేతికత వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు వదిలేసి, నైపుణ్యాలు పెంచుకుని ముందుకు సాగేందుకు ప్రయత్నించాలని ఉద్బోధించారు. 'ప్రస్తుతం ఒక ప్రాజెక్టులో 100 మంది పనిచేస్తుంటే, ఏఐ వల్ల 50 మంది సరిపోవచ్చు. అయితే మరిన్ని కొత్త ప్రాజెక్టులు/సేవలకు అవకాశం ఉంటుందన్నది గమనించాలి' అని వివరించారు. గత దశాబ్దిలోనే/మానవ చరిత్రలోనే అతిపెద్ద సాంకేతిక విప్లవంగా ఏఐని చూడొచ్చనీ పేర్కొన్నారు. హ్యూమనాయిడ్ రోబోటిక్స్ కంపెనీలు, సమాజంలో పెనుమార్పులకు కారణమవుతాయని తెలిపారు.

## సౌర ఫలకాల తయారీ ప్రారంభించిన రిలయన్స్




దిల్లీ: ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) సౌర ఫలకాల (ఫోటోవోల్టాయిక్ మాడ్యూళ్ల) తయారీని ప్రారంభించింది. బ్యాటరీ నిల్వ ఉత్పత్తి సౌకర్యాలను నిర్మించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు సంస్థ తెలిపింది. 2035 నాటికి నికర శూన్య ఉద్గారాల స్థితిని చేరుకునే లక్ష్యంలో భాగంగా, పునరుత్పాదక ఇంధనం, నిల్వ, హైడ్రోజన్ ఉత్పత్తి కోసం 2021లో 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.85,000 కోట్ల) ప్రణాళికను రిలయన్స్ ప్రకటించిన సంగతి విదితమే. ఇందులో భాగంగా సౌర పీవీ మాడ్యూళ్ల తొలి లైన్ ఏర్పాటు చేయడం పూర్తయిందని రిలయన్స్ తెలిపింది. వీటి ఉత్పత్తిలో ఉన్న అదానీ గ్రూప్, టాటా, వారీ ఎనర్జీ, విక్రమ్ సోలార్ వంటి సంస్థల జాబితాలో చేరింది.

చైనా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయ తయారీ సామర్థ్యాలను పెంచే ఉద్దేశంతో 2026 జూన్ నుంచి అన్ని స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులు దేశీయంగా ఉత్పత్తి చేసిన సెల్స్‌ను సౌర పీవీ మాడ్యూళ్లలో వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. 2030 నాటికి 500 గిగావాట్ల (జీడబ్ల్యూ) పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించడంలో దేశీయ సోలార్ ప్యానెళ్ల తయారీ సహాయపడనుంది.

**ప్రపంచంలోనే దిగ్గజ ఎనర్జీ, మెటీరియల్స్ కంపెనీ**

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో 5,000 ఎకరాల స్థలంలో రిలయన్స్ 'గిగా ఫ్యాక్టరీ'లను నిర్మిస్తోంది. సౌర ఫలకాలు, బ్యాటరీలు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్, ఫ్యూయెల్ సెల్స్ ఉత్పత్తి చేస్తోంది. సౌర ఫలకాలు సూర్యరశ్మిని గ్రహించి, ఫోటో వోల్టాయిక్ ప్రభావంతో విద్యుత్తుగా మారుస్తాయి. ప్రస్తుతం ఏడాదికి 10 గిగావాట్ల సామర్థ్యం ఉందని, వీలైనంత త్వరగా 20 గిగావాట్లకు చేరుకుంటామని రిలయన్స్ ముఖ్య ఆర్థిక అధికారి వి.శ్రీకాంత్ వెంకటాచారి మదుపర్ల సమావేశంలో పేర్కొన్నారు. 30 గిగావాట్ అవర్ బ్యాటరీ తయారీపైనా కంపెనీ దృష్టి సారించిందని తెలిపారు. 20 గిగావాట్ అవర్ సామర్థ్యాన్ని మాడ్యులర్ పద్ధతిలో విస్తరిస్తామని వెల్లడించారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో 150 బిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి భూమి, పంపిణీ వ్యవస్థ కోసం కంపెనీ చూస్తోందని వివరించారు.

గుజరాత్‌లోని కాండ్లాలో హరిత హైడ్రోజన్-రసాయనాల కాంప్లెక్స్‌ను రిలయన్స్ నిర్మిస్తోంది. ఇది మల్టీ జీడబ్ల్యూ ఎలక్ట్రోలైజర్ తయారీకి ఊతమిస్తుంది. ఈ ఏడాది ఆఖరుకల్లా 55 ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను కూడా కంపెనీ నిర్మించనుంది. కంపెనీకి ప్రస్తుతం 10 ఆపరేషనల్ ప్లాంట్లు ఉన్నాయి. ఇవన్నీ రిలయన్స్‌ను ప్రపంచంలోనే దిగ్గజ 'ఎనర్జీ అండ్ మెటీరియల్స్ కంపెనీ'గా మార్చడంలో సహాయపడతాయని కంపెనీ వివరించింది.

# అమెరికా టారిఫ్ వార్తలనూ గమనించాలి

**పాకిస్థాన్ పరిణామాలపై అప్రమత్తత**

**ఎఫ్ఎంసీజీ షేర్లకు నష్టాలు**




స్టాక్ మార్కెట్ దిశపై విశ్లేషకులు ఎటూ తేల్చలేకున్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైతే.. మార్కెట్లలో ఒడుదొడుకులు తప్పవని పేర్కొంటున్నారు. గతవారం చివరి 2 రోజులు నష్టపోయిన సూచీలు ఈవారం కొంతమేర లాభ పడొచ్చని మరికొందరు విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా చూస్తే.. నిఫ్టీ-50 సూచీ 23,800-23,500 స్థాయిలో దిద్దుబలాటుకు గురికావచ్చని.. లాంగ్ పొజిషన్లు జత చేసుకునేందుకు ఇది సమయమలని అంటున్నారు. సమీప కాలంలో 25,500 పాయింట్లకు సూచీ వెళ్లొచ్చనీ పేర్కొంటున్నారు. మన మార్కెట్లలో ఈనెల 21-25 తేదీల్లోనే విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు రూ.17,425 కోట్ల పెట్టుబడులు పెట్టారు. అయితే ఈనెల మొత్తంమీద చూస్తే, వీరి నికర ఉపసంహరణలు రూ.5,678 కోట్లుగా ఉన్నాయి.మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా గురువారం (మే 1న) సెలవు కావడంతో, ఈవారం ట్రేడింగ్ 4 రోజులే జరగనుంది. వివిధ రంగాలపై విశ్లేషకుల అంచనాలివీ..

నిఫ్టీ బ్యాంక్ ఒక శ్రేణిలో కదలాడొచ్చు. స్వల్పకాలానికి 55,000 పాయింట్ల స్థాయి కీలకం.

ఫలితాలపై మదుపర్లు దృష్టి సారిస్తున్నందున ఔషధ షేర్లు స్తబ్దుగా చలించొచ్చు.

జియో మాతృసంస్థ రిలయన్స్ ఫలితాల ప్రభావం టెలికాం షేర్లపై కనిపించొచ్చు. మే 13న ఫలితాలు ప్రకటించనున్న ఎయిర్‌టెల్ సాంకేతికంగా సానుకూలంగా ఉంది. లోహ రంగానికి వస్తే దేశీయంగా ఉక్కు వినియోగ వృద్ధి అంచనాలు మెరుగుపడితే, సంబంధిత షేర్లు పెరగొచ్చు. జిందాల్ స్టీల్(బుధ), జిందాల్ సా(శుక్ర) ఫలితాలను గమనించాలి. హిందాల్కో, టాటా స్టీల్, జిందాల్ స్టెయిన్‌లెస్, నాల్కో షేర్లపై 'కొనుగోలు' రేటింగ్‌ను ఓ బ్రోకరేజీ ఇస్తోంది. ఆయా కంపెనీల ఫలితాల నుంచి చమురు షేర్లకు సంకేతాలు అందొచ్చు. అంతర్జాతీయ మార్కెట్ల కదలికలు, చమురు ధరలూ ప్రభావం చూపుతాయి. ఎఫ్ఎంసీజీ కంపెనీల షేర్లు నష్టపోవచ్చు. గిరాకీ పుంజుకోవడంపై అగ్రశ్రేణి కంపెనీల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేయడం ఇందుకు నేపథ్యం. ఫలితాలను బట్టి వాహన షేర్లు కదలాడొచ్చు. మారుతీ సుజుకీ యాజమాన్యం వ్యాఖ్యల నుంచి సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు. చాలా వరకు కంపెనీలు వాహన ధరలను పెంచినా మార్జిన్లపై ఒత్తిడి తప్పకపోవచ్చు. టీవీఎస్ మోటార్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ ఈ వారమే ఫలితాలను వెల్లడించనున్నాయి. సిమెంటు కంపెనీల షేర్లు స్వల్పకాలంలో కాస్త పెరగొచ్చు. అయితే విలువలు ఇంకా అధికంగానే ఉన్నందున లాభాలు పరిమితంగానే ఉండొచ్చు. అల్ట్రాటెక్ సిమెంట్, అంబుజా సిమెంట్ సోమ, మంగళ వారాల్లో ఫలితాలు ప్రకటించనున్నాయి.




## మే 1 నుంచి ఫ్లిప్‌కార్ట్ మెగా సేల్..

**కస్టమర్లకు జాక్‌పాట్.. ఈ వస్తువులపై 50% తగ్గింపు**

ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ త్వరలో మెగా సేల్ మొదలుపెట్టనుంది. కోట్లాది మంది కస్టమర్ల కోసం SASA LELE సేల్‌ను తీసుకురాబోతోంది. ఈ సేల్ మే 2, 2025 నుంచి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో ప్రారంభమవుతుంది. ఈ సమయంలో మీకు ఇష్టమైన స్మార్ట్‌ఫోన్‌ల నుంచి పెద్ద పెద్ద గృహోపకరణాల వరకు అన్నీ సరసమైన ధరకు కొనుగోలు చేయవచ్చు. మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులైతే ఒక రోజు ముందుగానే అంటే మే 1, 2025 నుంచి SASA LELE సేల్‌ను సద్వినియోగం చేసుకునే అవకాశం లభిస్తుంది.

**ఎస్‌బీఐతో కార్డుంటే బంపర్ ఆఫర్..**

ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ దేశంలోని అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపింది. SBI క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపు చేసే కస్టమర్లు 10 శాతం వరకూ తగ్గింపును పొందుతారు. పూర్తి చెల్లింపు లేదా EMIలో కొనుగోలు చేసే వారికీ ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. దీనితో పాటు సేల్ ఆఫర్‌లో కస్టమర్లకు ఎక్స్ఛేంజ్ ఆఫర్, నో కాస్ట్ EMI ఆఫర్లు లభిస్తాయి. ఈ సేల్‌లో ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లకు 50 శాతం వరకు భారీ తగ్గింపులను ఉండబోతున్నాయి.




## ఆహార మార్కెట్‌లోకి పేరెంట్ పెట్ ఫుడ్

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అంకుర సంస్థ న్యూట్రిషన్ నెక్స్ట్.. పెంపుడు జంతువులకు వాటి వయసుకు తగిన పోషణ అందించేందుకు 'పేరెంట్' పేరిట ఆహారోత్పత్తులను ఆదివారం విడుదల చేసింది. ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సీఈఓ ప్రహర్ష చెరుకూరి మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల ఆహార మార్కెట్‌లో తమ ఉత్పత్తులు విప్లవాత్మక మార్పులు తెస్తాయని తెలిపారు. ప్రస్తుతం థాయిలాండ్‌లో ఈ ఉత్పత్తులు తయారవుతున్నాయని, అక్కడి నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలోని వర్గల్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సొంతంగా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. సుమారు రూ.84 కోట్ల పెట్టుబడితో, సంవత్సరానికి 40,000 టన్నుల పెంపుడు జంతువుల ఆహారోత్పత్తులను తయారు చేయాలనేది తమ లక్ష్యమన్నారు. సంస్థ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ మెంటార్ డాక్టర్ వెంకట ధర్మేంద్ర బొప్పన మాట్లాడుతూ పెంపుడు జంతువులకు తగిన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తుల ఎంపికలో చాలామంది ఇబ్బంది పడుతున్నారని, వారికి 'పేరెంట్' ఎంతో ఉపకరిస్తుందన్నారు. రెండేళ్ల పాటు అనేక పరిశోధనలు నిర్వహించి, ఈ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.



## ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలోకి డిక్సన్ టెక్నాలజీస్

న్యూఢిల్లీ: డిక్సన్ టెక్నాలజీస్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలోకి కూడా ప్రవేశిస్తోంది. అయితే తాము ప్రస్తుతం ఉత్పత్తి చేసే విడిభాగాలను తమ అవసరాలకే వినియోగిస్తామని, తదుపరి దశలో ఎగుమతులపై దృష్టి పెడతామని కంపెనీ సీఈఓ అతుల్ లాల్ తెలిపారు. తమ కంపెనీ భవిష్యత్ వృద్ధికి ఈ విడిభాగాల తయారీ మంచి అవకాశంగా నిలుస్తుందని చెప్పారు. తాము ఇప్పటికే డిస్‌ప్లే మాడ్యూల్స్‌పై ఒక ప్రాజెక్టును ప్రారంభించామని వెల్లడిస్తూ కెమెరా మాడ్యూల్స్, మెకానికల్ ఎంక్లోజర్స్, లిథియం అయాన్ బ్యాటరీలు వంటి విభిన్న రంగాల్లో గల అవకాశాలను మదింపు చేస్తున్నట్టు తెలిపారు.

# జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థినీ విద్యార్థులు, యువత స్వచ్ఛంద సంస్థల

## ప్రతినిధులు తదితరులు పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జూన్ 14న (నేడు) జిల్లాలోని అన్ని గ్రామాలలో, మండలాలలో, మున్సిపాలిటీలలో, జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించే యోగాంధ్ర ర్యాలీ, కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించండి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 13:**

జిల్లాలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, యువత,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని, జూన్ 14న (నేడు) జిల్లాలోని అన్ని గ్రామాలలో, మండలాలలో,మున్సిపాలిటీలలో, జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్వహించే యోగాంధ్ర ర్యాలీ, యోగా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను పెద్ద ఎత్తున ప్రజలు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు తదితర వారిని భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని ప్రతి కుటుంబంలో యోగ ఒక భాగం కావాలని ఆ దిశలో అధికార యంత్రాంగం కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ గారు అందరు జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తాసిల్దారులు తదితర అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈనెల 14న జిల్లాలోని అన్ని గ్రామాలలో మండలాలలో డివిజన్లో మున్సిపాలిటీలలో జిల్లా ప్రధాన కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, యోగ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే ఈనెల 17న శ్రీకాళహస్తి 18న తిరుపతి నందు 5,000 మందితో కార్యక్రమం 19 తేదీన సూళ్లూరుపేట నియోజకవర్గ బీవీ పాలెం నందు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని అలాగే జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థిని విద్యార్థులకు యోగా పై పలు పోటీలను నిర్వహించాలని సూచించారు.



యోగాంధ్ర కార్యక్రమాల సమన్వయం జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి చేయాలని సూచించారు. డి ఎల్ డి వో లు వారి పరిధిలోని ఎంపీడీవోలు బాధ్యతగా కార్యక్రమంలో అంకితభావంతో భాగస్వాములు అయ్యేలా, పక్కాగా కార్యక్రమాల నిర్వహణ జరిగేలా వారికి సూచనలు ఇస్తూ, పర్యవేక్షించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాలు చక్కగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో యోగా కార్యక్రమాల నిర్వహణ నిర్వహించే వెటన్యూలు ఇన్చార్జి అధికారుల వివరాలను సత్వరమే అప్డేట్ చేయాలని తెలిపారు. యోగ కార్యక్రమాల ఫోటోలు వీడియోలు హెచ్డి క్వాలిటీ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి క్యూఆర్ కోడ్ ఉన్నటువంటి దాని ద్వారా వెన్యూ నందు పాల్గొనవచ్చు అని అన్నారు.

ర్యాలీ నిర్వహణలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సమన్వయం చేసుకోవాలని అన్నారు. జిల్లా అధికారులు వారి కార్యాలయ సిబ్బంది అందరిని యోగ రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. రేపు నిర్వహించే యోగ కార్యక్రమాల ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం, బ్యానర్, క్వాలిటీ జియో ట్యాగ్ ఫోటోలు, వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు ఉండాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు, రేపటి కార్యక్రమం నిర్వహణ, జూన్ 21వ తేదీన నిర్వహించే కార్యక్రమానికి రిహార్సల్ అని తెలిపారు జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు ప్రదేశాలకు సంబంధించి సుమారు 6వేలు యోగా నిర్వహణ వెన్యూస్ ఉన్నాయని అన్నారు. యోగా పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వారి జీవితంలో ఒక భాగంగా యోగా ఉండేలా వారిని మోటివేట్ చేయాలని అన్నారు.జిల్లాలో యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

# నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు

**1100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**

**నవోదయ 2. 0 అవగాహన**

**నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ వి .రాముడు**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 13**



గ్రామీణ , పట్టణ ప్రాంత ప్రజలు నాటుసారా తో జీవితాలు నాశనం చేసుకోవద్దని నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ వి.రాముడు తెలిపారు. శుక్రవారంకర్నూలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, కర్నూల్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ సూచనల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో పట్టణంలోని నీలిషికారి కాలనీలో నాటు సారా తయారు కేంద్రాల మీద మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ దాడులలో 1100 లీటర్ల నాటుసారా తయారీకి సిద్ధం చేసిన బెల్లము ఊట ధ్వంసం చేసి, షికారి చిట్టెమ్మ, షికారి శైలజ, షికారి ధోర, షికారి చెన్నమ్మ అనే నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం నీలిషికారి కాలనీవాసులకు నవోదయం 2.%ా% కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పిస్తూ నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటు సారా నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. నాటుసారా వలన కలిగే అనర్థాలకు ప్రజలకు వివరించారు. ఈ దాడులలో నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ రామాంజనేయులు, కర్నూల్ ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ సుభాషిణి, ఎస్.ఐ మారుతి, ఆత్మకూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ జగదీష్, కర్నూలు ఎస్.ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రతిభ కనబరిచిన విద్యార్థికి చేయూత..!

**విద్యార్థి భవిష్యత్తు బంగారమే**

**దాతల సహకారం మరువలేనిది**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 13 -**

ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 974/1000 అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నంద్యాల జిల్లా డోన్ మండలం కొట్టాల చెరువు గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థినికి మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు నల్లబోతుల బోయ సురేష్ నాయుడు ఆధ్వర్యంలో దాతల సహకారంతో మండ్ల స్రవంతి తమ వంతుగా సహాయం అందించినట్లువాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థినిని హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కాలేజ్‌లో లాంగ్ టర్మ్ మెడికల్ కోర్సు కోసం అడ్మిషన్ చేయుటకు తమ వంతు సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి చెందిన ఆర్.ఎం.పి. శివ తమ విశేషమైన కృషితో ముందుండి సహాయహస్తం అందించారని దాతల సహకారం మరువలేనిదని అందుకు కృతజ్ఞతగా విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆయనను పూలమాలేసి దుశ్శాలుతో సన్మానించినట్లు తెలిపారు.



అనంతరం వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు విద్యార్థిని మెడికల్ విద్య కల నెరవేరేలా పలు కీలక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాక డోన్ తాలుకా అధ్యక్షులు బోయ కృష్ణ విద్యార్థిని ఆశీర్వదిస్తూ, తన దీవెనలతో భవిష్యత్తులో ఆమె అభివృద్ధి పట్ల మరింత ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతి విద్యార్థికి, ప్రతి దాతకు, ప్రతి నాయకునికి ఒక ప్రేరణగా నిలవాలన్నారు. కలలు కన్న ప్రతి విద్యార్థికి మా సందేశం ఇదే %-%ఆదరణ ఉన్న చోట ఆశ ఉంటుంది, సహకారం ఉన్న చోట సాఫల్యం ఉంటుంది పేర్కొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పంపిణీ...!

**చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్**

**నెహ్రూ నగర్ లో కిట్లు పంపిణీ**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 13 -**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టిడిపి సీనియర్ నాయకులు లోకానంద రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగు ,బెల్టు బూట్లు , సాక్సులు తదితర వాటిని టిడిపి సీనియర్ నాయకులు లోకానంద రెడ్డి, ఎంపీటీసీ చంద్రమోహన్ నాయుడు , మైనార్టీ నాయకులు షరీఫ్ మియా , ఐ టీడీపీ నాయకులు పాలమర్రి నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామినాథన్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం



అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయడం అభినందనీయమని తెలిపారు.

కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. చదువుతోనే విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వేగం పద్మ తెలుగుదేశం పార్టీ నాయకులు..జన్ను రామిరెడ్డి, బలిజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకరణలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్13.**



అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 08.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 05.00 గంటలకు శ్రీవారికి, అమ్మవార్లకు అభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం 7.30 - 8.00 గం.ల మధ్య శ్రీవారిని వాహన మండపంలోకి వేంచేపు చేశారు. తదుపరి ఉ. 8.00 - 9.00 గం.ల మధ్య సూర్య ప్రభ వాహనంపై స్వామి వారు వివరించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5.30 - 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ జరుగనుంది. శుక్రవారం రాత్రి 07.00 గం.లకు చంద్రప్రభ ప్రభ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు. జూన్ 14న రథోత్సవం జూన్ 14న శనివారం ఉదయం 09.00 గం.లకు రథోత్సవం జరుగుతుంది. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదల తదితర అంశాలను రాజ్యసభ చైర్మన్ కు నివేదించి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తాం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది: ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్13:**

ప్రభుత్వ హామీలపై రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు సంబంధించిన అంశాలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం తిరుపతి తాజ్ హోటల్ నందు సమీక్ష నిర్వహించి సమావేశంలో వచ్చిన పలు అంశాలను రాజ్యసభ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత మంత్రిత్వ శాఖల ద్వారా పెండింగ్ అంశాల పరిష్కార దిశగా చర్యలు చేపడతామని కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్ నందు ప్రభుత్వ హామీల పై రాజ్యసభ అధ్యయనం సందర్శన బృందం చైర్మన్ ఆధ్వర్యంలో రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కమిటీ ప్రభుత్వ హామీల పై రాజ్యసభ చే ఏర్పాటుచేసిన కమిటీ అని దీనికి రాజ్యసభ చైర్మన్ భారత ఉపరాష్ట్రపతి గారు ఉంటారని తెలిపారు. సాధారణంగా పలు నియోజకవర్గాలకు చెందిన రాజ్యసభ సభ్యులు వారి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలైన పెండింగ్ ప్రాజెక్టులు నిధుల విడుదల నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై ప్రశ్నిస్తుంటారని వాటిపై ప్రభుత్వం ఇచ్చిన హామీల పై వాటి అమలు సమీక్షించడానికి ఈ ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం ఏర్పాటయిందని తెలిపారు. ఈ కమిటీ పలు రాష్ట్రాల సందర్శన చేసి సమీక్షిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సందర్శన చేయడం జరిగిందని, గౌరవ రాజ్యసభ సభ్యులు పార్లమెంటు నందు పలు ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్



అంశాలు, నిధులకు సంబంధించిన అంశాలు, తదితర వివరాలు అడుగుతూ ఉంటారని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సదరు కమిటీ గుజరాత్ రాష్ట్ర అహ్మదాబాద్ నందు ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటనలో పలువురు చనిపోయిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. గౌరవ భారత ప్రధానమంత్రి ఈ దుర్ఘటనపై మరియు బాధిత కుటుంబాలకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెండింగ్ అంశాలపై చర్చించడం జరిగిందని సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల విడుదలకు, ప్రాజెక్టుల పురోగతికి, జాతీయ రహదారులు తదితర వాటి అభివృద్ధి కొరకు అండగా ఉండేందుకు సుముఖంగా ఉందని అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నదని, ఏపీ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అని, దానికి నిధులకు అన్ని విధాలుగా అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయని అందులో ఏపీలో కూడా పలు ప్రాజెక్టులు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని అటవీ ప్రాంతాలలో జాతీయ రహదారులు విస్తరణకు అవకాశం లేని వాటిలో పర్మిషన్ లు రావడం కష్టమని తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున శాటిలైట్ రహదారులు వస్తున్నాయని అందులో ముంబై నుండి చెన్నై కి ఆంధ్రప్రదేశ్ మీదుగా సదరు రహదారి వెళుతుందని తద్వారా చెన్నై రాష్ట్రమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ జాతీయ రహదారుల వలన కృష్ణపట్నం పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక









# విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం

## టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

## విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం

## మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ





గాంధీనగర్: మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రతమరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

**విమానప్రమాదంలో 242 మంది మృతి చెందినట్లే నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్ అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్ అహ్మదాబాద్ అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు- లేరని అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీ-ష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు. విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.**




# పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేవ్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పొలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధించినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో

కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని

ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.



# ప్రతి UPI పేమెంట్ కు ఎంత కట్ చేస్తారంటే!

**యూపిఐ పేమెంట్లపై పన్ను బాదుడు దుమారం చెలరేగడంతో వెనక్కి తగ్గిన కేంద్రం**

**భాగస్వామ్య పక్షాల ప్రభావం లేకుండా మోడీ నిర్ణయాలు**

**న్యూఢిల్లీ:** మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్దరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు.

ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జిలను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు- వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహకరించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపోయారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి. జిఎస్టీ వంటి బాదుళ్లపైనా చర్చించాలి. అలాగే యూపిఎ పేమెంట్లపైనా చర్చించాలి. అప్పుడే చంద్రబాబుకు విలువ పెరుగుతుంది. భాగస్వామ్య పక్షాలు పట్టుబిగిస్తేనే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలపై మోడీ వెనకడుగు వేస్తారు.



# రైతులకు అండగా ప్రభుత్వం

## దిగుబడులతో రైస్‌బౌల్‌గా తెలంగాణ

హైదరాబాద్:తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

# మోగిన బడిగంటలు

**ముగిసిన వేసవి సెలవులు**

**తెరుచుకున్న స్కూళ్లు**



**హైదరాబాద్:** బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.





# ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు




52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో

ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది.

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..

సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.


ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..







పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?







చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..







వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది. పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి. ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!



మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.



# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి


**మెగా** బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.




# గోపీచంద్ పుట్టినరోజు.. కొత్త మూవీ గ్లింప్స్ విడుదల


**టాలీవుడ్** యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు- సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై -టె-క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి ÷-టసైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.

# బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల




'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూ-కశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు- అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల కానుంది.





# వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు



అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడింది.

ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ- కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు- ఇండస్ట్రీలోను, ఇటు- ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ ÷-టసైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్-మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.


# సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం ప్రమాదంపై హీరో నిఖిల్



మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుధశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

# హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు

హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్‌ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు- ఇతర దేశాల్లో -టె-క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్‌ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు- జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్‌ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది.



తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్‌ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్‌ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట .దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,